# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 01-01-2026 సమయం : రాత్రి 8గం. 30ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- ❖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ మాత్రమే కాదని సానుకూల మార్పులను తీసుకురావడానికి ఒక అవకాశమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- ❖ ఆపరేషన్ సిందూర్ సమయంలో డీఆర్డీఓ అభివృద్ధి చేసిన ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
- ❖ గౌహతి - కోల్‌కతా మధ్య వందే భారత్ స్లీపర్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలో ప్రారంభిస్తారని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం కొత్త శక్తిని, సానుకూల మార్పును సూచిస్తూ.. స్వీయ-ఆలోచన, నూతన నిర్ణయాలకు అవకాశం కల్పిస్తుందని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సును తెస్తూ.. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే సమిష్టి సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం అందరికి విజయాలను అందించి, మంచి ఆరోగ్యం, శ్రేయస్సును తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను వెలిబుచ్చారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ మాత్రమే కాదని, దేశంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి ఒక అవకాశం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో SOAR-స్కిల్లింగ్ ఫర్ AI రెడీనెస్ లో

భాగంగా ఈరోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి అభ్యాసకులకు AI సర్టిఫికెట్లను ప్రదానం చేసి.. "స్కిల్ ది నేషన్ ఛాలెంజ్" అనే జాతీయ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... వివిధ రంగాలలో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యత వేగంగా పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఈ సాంకేతికతను నేర్చుకోవడం చాలా అవసరమని తెలియజేస్తూ...

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఆపరేషన్ సిందూర్ సమయంలో DRDO అభివృద్ధి చేసిన ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ రోజు DRDO 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని DRDO ప్రధాన కార్యాలయాన్ని రక్షణ మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సాయుధ దళాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడం ద్వారా భారతదేశ స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించినందుకు DRDOను ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన విధంగా సుదర్శన్ చక్ర సృష్టిలో DRDO కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొంటూ...

(వాయిస్ 32 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో జాతీయ గేయం వందేమాతరం రెండు వెర్షన్‌లను ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) గౌరవ్ ద్వివేది ఈ రోజు ఆవిష్కరించారు. ఆకాశవాణి ప్రదర్శనకు ప్రతిపాదించిన 25 సంగీత వెర్షన్ల నుండి మొదటిగా ఈ రెండు వెర్షన్లను వందేమాతరం 150వ వార్షికోత్సవంలో భాగంగా డిజిటల్‌గా విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ... వందేమాతరం కేవలం స్వాతంత్ర్య ఉద్యమ గేయం మాత్రమే కాదని.. జాతీయ ఐక్యత, సమగ్రతకు శాశ్వత చిహ్నమని అన్నారు. వివిధ సంగీత శైలులలో ప్రదర్శించబడిన ఈ పాట విభిన్న వెర్షన్లు దేశ పౌరులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని, దేశం సాంస్కృతిక వైవిధ్యాన్ని బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = =

దేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు గౌహతి - కోల్‌కతా మధ్య త్వరలో నడుస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. న్యూఢిల్లీలో ఆయన పాత్రికేయుల సమావేశంలో ఈరోజు మాట్లాడుతూ... దేశీయంగా రూపొందించి తయారు చేసిన వందే భారత్ స్లీపర్ రైలు చివరి హై-స్పీడ్ ట్రయల్‌ను భారత రైల్వేలు పూర్తి చేశాయని స్పష్టం చేశారు. 16 కోచ్‌ల స్లీపర్ రైలును వెయ్యి నుండి 1,500 కిలోమీటర్ల వరకు సుదూర ప్రయాణానికి అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాబోయే 15 నుండి 20 రోజుల్లో ఈ రైలును ప్రారంభిస్తారని అశ్విని వైష్ణవ్ తెలియజేస్తూ...

(వాయిస్ 26 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల కోసం ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం నేటితో 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. గర్భిణీ, పాలిచ్చే తల్లుల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపరచడానికి, ఆర్థిక సహాయం అందించడానికి ఈ పథకం 2017 జనవరి 1న ప్రారంభించారు. ఈ పథకం కింద లబ్దిదారులు మొదటి

బిడ్డకు 5 వేల రూపాయలు, రెండవ ఆడపిల్లకు 6 వేల రూపాయల నగదు ప్రయోజనాన్ని పొందుతారు. గర్భధారణ నమోదుపై మొదటి విడత 3 వేల రూపాయలు, ప్రసవం తర్వాత రెండవ విడత 2 వేల రూపాయలు ఇవ్వబడతాయి. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకారం... 4 కోట్ల 50 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం కింద నమోదు కాగా వారికి 19 వేల కోట్ల రూపాయలకు పైగా పంపిణీ చేయబడింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఫిబ్రవరి 1 నుండి పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ప్రకటించింది. సిగరెట్లు, పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ అమలు కానుంది. గతంలో ఇది 28 శాతం ఉండేది. బీడీలపై మాత్రం జీఎస్‌టీ రేటు 18 శాతంగా కొనసాగుతోంది. GSTతో పాటు పాన్ మసాలాలపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు కూడా విధించనున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఈరోజు సాంఖ్యికి పేరుతో తన కొత్త లోగో మస్కట్‌ను ఆవిష్కరించింది. ఈ శాఖ సంస్థాగత గుర్తింపును ఆధునికీకరించడానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి, దేశ నిర్మాణంలో అధికారిక గణాంకాల పాత్రను బలోపేతం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలలో ఇది మైలురాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త లోగో దేశ అభివృద్ధిలో డేటా ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

వచ్చే నెల 1వ తేదీ నుండి అన్ని కొత్త ఫాస్ట్ ట్యాగ్ జారీలకు, కార్లకు నో యువర్ వెహికల్ (KYV) కార్డులను నిలిపివేస్తున్నట్లు జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఈ రోజు ప్రకటించింది. ప్రజా సౌలభ్యాన్ని పెంచడానికి, జాతీయ రహదారుల వినియోగదారులు ఎదుర్కొంటున్న యాక్టివేషన్ తర్వాత వేధింపులను నిరోధించడానికి ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫిర్యాదులు అందిన నిర్దిష్ట సందర్భాలలో మాత్రమే KYV అవసరమవుతుందని, ఎటువంటి ఫిర్యాదు లేనప్పుడు, ఇప్పటికే ఉన్న కార్ ఫాస్ట్ ట్యాగ్‌లకు KYV అవసరం ఉండదని ఆ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఈ నెల 5వ తేదీ వరకు ఒడిశా, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలలో దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ విభాగం (IMD) అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలో కూడా ఈరోజు తేలికపాటి వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలియజేసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 85 వేల 220 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై... చివరికి 32 పాయింట్ల నష్టంతో 85 వేల 188 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 17 పాయింట్లు లాభపడి 26 వేల 146 వద్ద ముగిసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

= = = = = = = = = = = = = = = = = = = = = =